చార్మినార్ చూసేందుకు వచ్చి..

కాచిగూడ,మార్చి 29: ఇంట్లో చెప్పకుండా చార్మినార్ చూడడానికి వచ్చి, కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంలో తిరుగుతున్న ముగ్గురు విద్యార్థులను కాచిగూడ రైల్వే పోలీసులు చేరదీశారు. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. బిహార్‌కు చెందిన శివం మిశ్రా(17) పండిత్ కోర్సు చదువుతున్నాడు. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన కిరణ్‌సింగా (16) పదో తరగతి చదువుతున్నది. వీరిద్దరు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యారు. కిరణ్‌సింగా స్నేహితురాలైన హేన్‌పుష్ప (15) 9వ తరగతి చదువుతుంది. ఈ ముగ్గురు హైదరాబాద్‌లోని చార్మినార్ చూసేందుకు ప్లాన్ వేసుకున్నారు. ఈ ముగ్గురు రైలులో హైదరాబాద్‌కు వచ్చి కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో దిగి దిక్కులు చూస్తూ తిరుగుతుండగా.. అదే సమయంలో డ్యూటీలో ఉన్న రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్‌రావు గమనించి చేరదీశాడు. కిరణ్‌సింగా, హేన్‌పుష్పను ఆశ్రిత స్వచ్ఛంద సంస్థకు అప్పగించగా, వారు అఫ్జల్‌గంజ్‌లోని ఓపెన్ షెల్టర్ హోంకు తరలించి, శివం మిశ్రాను సైదాబాద్ హోంకు తరలించినట్లు బీజీ ప్రసాద్‌రావు పేర్కొన్నారు.

ఇంటి లీజు వివాదం..

విశ్రాంత డీజీపీ ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, మార్చి 29: ఇంటికి సంబంధించిన అద్దెను సకాలంలో చెల్లించకపోవడంతో పాటు తన అనుమతిలేకుండా ఇతరులకు సబ్ లీజుకు ఇచ్చి, మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ త్రిపుర మాజీ డీజీపీ ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 71లోని నవ నిర్మాణనగర్‌కు చెందిన కె.నాగరాజు త్రిపుర డీజీపీగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆయనకు బంజారాహిల్స్ రోడ్ నం. 2లో ఉన్న ఇంటిని 2017లో హబీబ్‌నగర్‌కు చెందిన కిశోర్‌కుమార్‌కు ఐదేళ్ల కోసం లీజుకు ఇచ్చారు. లీజు ఒప్పందంలో భాగంగా ఇంటిని వేరే వ్యక్తులకు సబ్ లీజు ఇవ్వకూడదని, ఇంట్లో ఎలాంటి మార్పులు చేయవద్దని, జనవరి 2023లో ఖాళీ చేయాలని నిబంధనలు పెట్టుకున్నారు. అయితే, నిర్ణీత సమయంలో ఇంటిని ఖాళీ చేయకపోవడంతో పాటు ఇంటి యజమాని అనుమతి లేకుండానే మార్పులు చేశారని, ఇటీవల ఇంట్లోని కొంతభాగాన్ని అబ్దుల్ రహీం, దామోదర్ దాస్ బజాజ్‌కు సబ్ లీజుకు ఇచ్చినట్లు తేలింది. తన ఇంటికి సంబంధించిన గోడలు పగలగొట్టడంతో పాటు మోడిఫికేషన్ పేరుతో కొత్తగా గది నిర్మించినట్లు గుర్తించిన నాగరాజు గట్టిగా నిలదీశాడు. దీంతో మూడు నెలలుగా అద్దె చెల్లించడం మానేశారు. ఇల్లు ఖాళీ చేయాలని చెప్పగా.. తాము అడ్వాన్స్‌గా చెల్లించిన రూ.9 లక్షలు ఇవ్వాలని, అప్పటి వరకు ఇల్లు ఖాళీ చేసే ప్రసక్తి లేదని చెప్పారు. అయితే, తనకు రావాల్సిన మూడు నెలల అద్దెతో పాటు ఇంటికి చేసిన డ్యామేజీని లెక్కిస్తే తనకే లక్షలాది రూపాయలు ఇవ్వాల్సి ఉంటుందని, తనను మోసం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగరాజు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కిశోర్, అబ్దుల్ రహీం, దామోదర్ దాస్ బజాజ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వేగం బాలుడి ప్రాణం తీసింది..

మెహిదీపట్నం, మార్చి 29: అతివేగం 14 ఏండ్ల బాలుడి ప్రాణం తీసింది. మరో బాలుడు గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ ప్రమాదం లంగర్‌హౌస్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ కథనం ప్రకారం.. గోల్కొండ నయా ఖిల్లా ప్రాంతానికి చెందిన ఉస్మాన్ అలీ(14) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం అతడు తన సోదరుడు పుర్ఖాన్ అలీ(13)తో కలిసి స్కూటీపై టోలిచౌకి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై నుంచి షేక్‌పేట వైపు వెళ్తున్నాడు. ఫ్లై ఓవర్ ప్రారంభంలో స్కూటీపై వేగంగా వెళ్లడంతో వాహనం అదుపుతప్పి.. డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉస్మాన్ అలీ అక్కడిక్కడే మృతి చెందాడు. పుర్ఖాన్ అలీ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న తనిఖీలు

రూ.2.86 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, మార్చి 29 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా గ్రేటర్ వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో రూ.2.86 కోట్ల నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.51.76 లక్షల విలువ గల ఇతర వస్తువులను పట్టుకున్నట్లు ఆయన వివరించారు. 11 కేసుల్లో రూ. 50వేలకు మించి, ఆధారాలు లేని రూ.80,03,590 నగదు సీజ్ చేయగా, 9 కేసులకు సంబంధించి రూ.20,74,590 విడుదల చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన రెండు కేసులను ఐటీ శాఖకు బదిలీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 10 కేసుల్లో రూ.77,03,590 సీజ్ చేయగా, 8 కేసులకు సంబంధించి రూ.17,74,590 నగదు రిలీజ్ చేశామని, రూ.59,29,000 నగదుకు సంబంధించి రెండు కేసులను ఐటీ శాఖకు పంపినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఒక కేసులో రూ.3 లక్షలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు సమర్పించడంతో విడుదల చేశామని తెలిపారు. అత్యవసరమైన కేసులను (పర్యాటకులు) వెంటనే పరిశీలించి నగదును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ 9618888110, కమిటీ కన్వీనర్ మొబైల్ నంబర్ 9177872249లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి దుర్మరణం

బైక్ ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 29: రోడ్డు ప్రమాదంలో 15 ఏండ్ల బాలుడు మరణించాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ యాకూబ్ ఖాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి కుమారుడు మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్ (15) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అతడి ఇంటి పక్కన నివాసముంటున్న హలీముద్దీన్ ఏసీ మెకానిక్. గురువారం మధ్యాహ్నం మొలాలిలో ఏసీ రిపేర్ కోసం హలీముద్దీన్ బయలుదేరుతున్న సమయంలో.. తనతో పాటు బైక్‌పై ఇమ్రాన్ ఖాన్‌ను కూడా తీసుకెళ్లాడు. కొంతదూరం వెళ్లిన తర్వాత.. హలీముద్దీన్ తన బైక్‌ను ఇమ్రాన్‌కు ఇచ్చాడు.

బంజారాహిల్స్ రోడ్ నం. 1లో వెనుక నుంచి వచ్చిన ఓ బైక్.. ఇమ్రాన్ నడిపిస్తున్న బైక్‌ను ఓవర్‌టేక్ చేయడంతో ఆందోళనకు గురైన ఇమ్రాన్ బైక్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో బైక్ నడిపిస్తున్న ఇమ్రాన్‌కు తీవ్రగాయాలు కావడంతో సమీపంలోని మహావీర్ ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మైనర్ అయిన తన కొడుకుకు బైక్ ఇచ్చి ప్రమాదానికి కారణమైన హలీముద్దీన్‌పై చర్యలు తీసుకోవాలంటూ మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో.. కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మిర్యాల జితేందర్ రెడ్డి (ఫైల్)

తాను మరణిస్తూ.. జీవనదానం

ఖైరతాబాద్, మార్చి 29 : తాను మరణిస్తూ ఐదుగురికి కొత్త జీవితాన్ని అందించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గోపాలగిరికి చెందిన మిర్యాల జితేందర్ రెడ్డి (48) రైతు. ఆయన భార్య మిర్యాల నవిత. సాయిశ్రీ, సుదీప్ రెడ్డి సంతానం. ఈ నెల 26న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని సోమాజిగూడలోని యశోద దవాఖానలో చేర్పించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు గురువారం బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు. అవయవ దానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలు, కండ్లను సేకరించారు.

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి ఆత్మహత్య

మల్కాజిగిరి, మార్చి 29: ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో పనిచేస్తున్న జేడబ్ల్యూ పీకే ప్రహరాజ్(40) కుటుంబ సమస్యలతో శుక్రవారం ఉదయం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ఆఫీసర్ వర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కన్‌స్ట్రక్షన్ సైట్‌లో బ్లాస్టింగ్

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

మూసాపేట, మార్చి29: కన్‌స్ట్రక్షన్ సైట్‌లో ప్రమాదవశాత్తు జరిగిన బ్లాస్టింగ్‌లో ఒకరు మృతి చెందగా.. మరొక కార్మికుడు తీవ్రగాయాలకు గురయ్యాడు. ఈ ప్రమాదం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం.. వెస్టు బెంగాల్‌కు చెందిన హరిలాల్ మెహంత్(54), బిహార్‌కు చెందిన పంకజ్ ఆలం(32) కూకట్‌పల్లి హానర్ కన్‌స్ట్రక్షన్‌లో కార్మికులుగా పనిచేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం బండ రాళ్లను తొలగించేందుకు బ్లాస్టింగ్ చేస్తుండగా.. హరిలాల్‌మెహంత్, పంకజ్ ఆలంకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు వారిని స్థానిక దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ హరిలాల్ మెహంత్ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేశ్, తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

కాటేదాన్‌లో బాలిక దారుణ హత్య

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 29: ఓ బాలిక తలపై బండరాయితో దాడి చేసి.. దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీపంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఓ బాలిక తలపై బండరాయితో మోదీ హత్య చేశారు. తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి.. ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి.. దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు జల్‌పల్లి ప్రాంతానికి చెందిన బాలికగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన మోహిన్ (31)ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఇన్‌స్పెక్టర్ వేధింపులు ఆపకపోతే.. ఆత్మహత్య చేసుకుంటా

యోగా మాస్టర్ శ్రీనివాస్

వెంగళరావునగర్, మార్చి 29: మధురానగర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ వేధింపులు ఆపకపోతే.. తాను ఆత్మహత్య చేసుకుంటానని యోగా మాస్టర్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రహ్మత్‌నగర్‌లోని వీడియో గల్లీలో ఉన్న తన ఇంటి లోపలి నుంచి గడియ పెట్టుకుని.. పెట్రోల్ బాటిల్ పట్టుకుని వీడియోను విడుదల చేశారు. తన భార్యతో మనస్పర్థాలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లిందన్నారు. కొంత మంది రౌడీలు తన భార్య నుంచి ఈ ఇంటిని కొనుగోలు చేశామని చెబుతున్నారని, ఆ రౌడీలకు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. పోలీసుల సహకారంతో తన ఇంటి నుంచే తనను తరిమేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. పోలీసులు తనకు అన్యాయం చేస్తే.. ఇక తనకు చావే గతన్నారు. ఈ విషయమై మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి స్పందిస్తూ.. కూతురు ఉన్నత చదువుల కోసం భార్య తన తల్లి నుంచి వచ్చిన ఇంటిని నూకరాజు అనే వ్యక్తికి విక్రయించారని, 8 ఏండ్లుగా తన తండ్రి తమను పట్టించుకోలేదని, ఇప్పుడు వచ్చి ఇల్లు తనదేనంటూ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడంటూ కూతురు సాయిశ్రేయ, భార్య రేఖ చేసిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా అతడిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అత్తకు చెందిన సంతకం ఫోర్జరీ చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పడం అవాస్తవమన్నారు.

ఓల్డ్ స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం

శంషాబాద్ రూరల్, మార్చి 29 : నివాస ప్రాంతాల్లో ఉన్న ఓల్డ్ స్క్రాప్ గోదాంలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటన శుక్రవారం శంషాబాద్ పట్టణంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని రాళ్లగూడ రోడ్డులో ఉన్న కేజీఎస్ ఓల్డ్ స్క్రాప్ గోదాంలో ఉదయం 10 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్టు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్, మున్సిపల్ సిబ్బంది కలిసి మంటలు అదుపుచేశారు. నివాస ప్రాంతాల్లో గోదాంలకు అనుమతి ఇవ్వకూడదని స్థానికులు కోరారు. స్థానిక మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాం చుట్టూ ఉన్న చెత్తకు ఎవరో నిప్పుపెట్టారని, దీంతో అగ్నిప్రమాదం సంభవించిందని గోదాం యజమాని మహ్మద్ జహంగీర్ తెలిపారు. దాదాపు రూ. 10 లక్షల మేరకు ఆస్తి నష్ట జరిగినట్టు పేర్కొన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ బాలరాజు తెలిపారు.

శంషాబాద్ పట్టణంలోని ఓల్డ్ స్క్రాప్ గోదాంలో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

డిన్నర్ చేద్దామంటూ.. యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన డెలివరీ బాయ్

బంజారాహిల్స్,మార్చి 29: డిన్నర్ చేద్దామంటూ.. ఓయో రూమ్‌కు తీసుకువెళ్లిన యువకుడు ఓ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మల్లేపల్లి నివాసి ఉబెదుల్లా ఖాన్(22) జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కేపీహెచ్‌బీలోని ఓ హాస్టల్‌లో ఉంటున్న యువతి(22)తో ఎనిమిది నెలల కిందట ఉబెదుల్లాకు ఓ మీటింగ్‌లో పరిచయమైంది. అప్పటి నుంచి ఆ యువతితో స్నేహం కొనసాగించిన ఉబెదుల్లా.. గురువారం సాయంత్రం ఆమెకు ఫోన్ చేశాడు. ఇద్దరం కలిసి డిన్నర్ చేద్దామంటూ అతడు చెప్పడంతో యువతి అంగీకరించింది. ఇద్దరూ కలిసి బైక్‌పై కొద్దిసేపు షికార్లు కొట్టారు. రాత్రి 10 గంటల సమయంలో బిర్యానీతో పాటు బీర్ బాటిళ్లు కొనుగోలు చేసిన ఉబెదుల్లా ఖాన్.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓయో రూమ్‌కు ఆమెను తీసుకువెళ్లాడు. బలవంతంగా మద్యం తాగించాడు. మద్యం మత్తులో అపస్మారక స్థితిలోకి జారుకున్న ఆ యువతిపై లైంగికదాడికి పాల్పడటంతో పాటు సెల్‌ఫోన్‌లో వీడియో తీసుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున మెలకువ వచ్చిన యువతి.. తన ఒంటిపై బట్టలు లేకపోవడంతో పాటు పక్కనే ఉబెదుల్లా పడుకుని ఉన్న విషయం కనిపించింది. అతడి ఫోన్‌లో రికార్డింగ్ చేసిన విషయాన్ని గుర్తించిన యువతి ఫోన్‌ను తీసుకుని ధ్వంసం చేసింది. డిన్నర్ పేరుతో పిలిచి.. బీరు తాగించి అఘాయిత్యానికి పాల్పడిన ఉబెదుల్లాఖాన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు.. నిందితుడు ఉబెదుల్లాఖాన్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ప్రణాళికా విభాగం అధికారులకు మెమోలు

సిటీబ్యూరో, మార్చి 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)లోని ప్రణాళికా విభాగంలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పాత్రపై విచారణ కొనసాగుతోంది. ఇటీవల పెద్ద ఎత్తున అవినీతి ముద్ర పడిన హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలో ఏ స్థాయి అధికారి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తున్నామని సంకేతాలిచ్చేందుకు ఉన్నతాధికారులకు మెమోలు జారీ చేసినట్లు సమాచారం. గండిపేట మండల పరిధిలోని పుప్పాల గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 314, 317, 330, 332 పరిధిలో ఉన్న స్థలంలో మాస్టర్‌ప్లాన్‌లో ప్రతిపాదించిన 100 అడుగుల రోడ్డులో తమ భూములు పోయాయని కొందరు టీడీఆర్ కోసం దరఖాస్తు చేసుకోగా, ఆయా స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్లు, వాటి యజమానులు ఎవరు అన్న విషయాలను అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ (ఏపీఓ) పరిశీలించకుండానే వారికి టీడీఆర్ (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంట్ రైట్స్) కింద పరిహారాన్ని ఇవ్వాలని సిఫారసు చేశారు. దీంతో ఈ సంఘటనలో మెట్రో పాలిటన్ కమిషనర్ ఏపీఓను సస్పెండ్ చేశారు. ఈ ఉదంతంపై పూర్తి స్థాయిలో విచారణ చేసేందుకు హెచ్ఎండీఏ ఎస్టేట్ ఆఫీసర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించి విచారణ చేపట్టారు. అందులో భాగంగానే ప్లానింగ్ విభాగంలో ఇద్దరు ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా మెమోలు ఇచ్చి.. వారి నుంచి సమగ్ర వివరణ కోరినున్నారని తెలిసింది. విచారణ మొక్కుబడిగా కాకుండా ఇందులో బాధ్యులైన ఉన్నతాధికారుల పాత్ర ఎంత వరకు ఉంది.. ఎవరి వత్తిడి మేరకు ఏపీఓ చేశారు.. అన్న వివరాలను రాబట్టే పనిలో విచారణ అధికారి ఉన్నారు.

అరేళ్ల బాలిక ఆత్మహత్య

అబిడ్స్, మార్చి 29: అనుమానాస్పద స్థితిలో ఆరేళ్ల బాలిక చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎల్. బాలు చౌహాన్ కథనం ప్రకారం.. నేపాల్‌కు చెందిన డిల్లు, హష్మిత గోషామహల్ జోషివాడి ప్రాంతంలో అద్దె ఇంట్లో నివాసముంటూ.. ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. ప్రతిరోజూ పిల్లలను ఇంట్లో ఉంచి డ్యూటీకి వెళ్తారు. పిల్లలు ఇంటి లోపలి నుంచి గడియ వేసుకుంటారు. గురువారం కూడా ఇదే తరహాలో వారు లోపలి నుంచి గడియ వేసుకున్నారు. తల్లి డ్యూటీ ముగించుకొని రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో ఇంటికి వచ్చింది. తలుపుకొట్టగా మూడేళ్ల బాలుడు తలుపు తీశాడు. ఆరేండ్ల బాలిక గదిలో చున్నీతో ఉరేసుకొని కనిపించింది. వెంటనే పక్కనే ఉన్న ఓ మహిళ సహాయంతో బాలికను చికిత్స నిమిత్తం నిలోఫర్ దవాఖానకు తరలించగా.. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. షాహినాయత్‌గంజ్ పోలీసులకు సమాచారమివ్వగా.. వారు కేసు నమోదు చేసుకుని బాలిక మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఆరేళ్ల బాలిక ఆత్మహత్య విషయమై అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

FOR SALE

★వాడిన ప్లాస్టిక్ (Plastic), వాడిన కలప (Wood), పాత ఇనుము మా వద్ద కలదు, అమ్మబడును. కొనదలచిన వారు సంప్రదించగలరు. Contact: 9676064086. NT-1767

TOURS & TRAVELS

★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధ్వారకలు, సముద్రంలో జవలింగాలు 13 రో॥, 22 యా॥; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★26/06 - డిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో॥; ★07/09 - కాశీ, గేవాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిజాదేవి, వైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

PLOT FOR SALE

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

PLOT FOR SALE

★Shamirpet, Medchal Dist., 194 Sq.Yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA fully Developed Layout. Ph: 9703544199. NT-327976

★యాప్రాల్ బాలాజీ నగర్‌లో తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల స్థలం మరియు అందలి నిర్మించిన 2 Asbestors రూములతోసహా అమ్మకం. డైరెక్ట్: 9949954009. NT-311812

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4